


## రద్దు అయిన ప్యాసెంజర్ రైళ్లను పునరుద్ధరించాలి

**కావలి అక్టోబర్ 15 ప్రభాతవార్త** విజయవాడ - గూడూరు జంక్షన్న మధ్య కొత్తగా 3వ లైను వేస్తున్న కారణంగా రద్దుచేసిన ప్యాసెంజర్ రైళ్లను వెంటనే పునరుద్ధరించాలని వైయస్ఆర్ రైతు సంఘం నాయకులు మెట్టుమాల్యాద్రి యాదవ్ రైల్వే ఉన్నతాధికారులకు ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తరైల్వే లైను కారణంగా పలు ప్యాసెంజర్ రైళ్లను రైల్వే అధికారులు రద్దుచేశారని ఈ రైళ్ల రద్దువలన ఈ రైళ్లలో ప్రతినిత్యం తిరిగే పేద,మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియచేశారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అత్యధిక చార్జీలు పెట్టి ప్రయాణించలేక పోతున్నామని తెలియచేశారు. బిట్రగుంట - విజయవాడ, విజయవాడ - బిట్రగుంట, బిట్రగుంట - చెన్నయ్, చెన్నయ్ - బిట్రగుంట ప్యాసెంజర్‌లతో పాటు తరచుగా పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను అప్పుడప్పుడూ తాత్కాలికంగా రదు చేస్తున్నారి దీనివల ప్రయాణికులకు ఎప్పుడు ఏ రైలు రద్దు అవుతుందో అర్ధంకాక ప్రయాణికులలో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలియచేశారు. వెనువెంటనే రద్దుఅయిన ప్యాసెంజర్ రైళ్లను పునరుద్ధరించాలని తెలియచేశారు.

## కామాక్షితాయికి బంగారు చైను బహుకరణ



**బుచ్చి అక్టోబర్ 15 ప్రభాతవార్త** పవిత్రపుణ్య క్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లి కార్జున స్వామి కామాక్షితాయి సన్నిధిలో కామాక్షితాయికి కొడవలూరు మండలం బ్రహ్మరెడ్డి పాళెం గ్రామానికి చెందిన రవి, రాధా 8 గ్రాములు బంగారు చైను బహుకరించారు. ఈసందర్భంగా వారి గోత్రనామాలతో పూజలు చేయించి ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతులు వారికి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## అరబిందో, ఆదాని జగన్ బినామీ కంపెనీలే



**నెల్లూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** అరిబిందో, అదాని డిస్టిల్లరీస్, ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్‌లు అన్నీ జగన్‌మోహన్‌రెడ్డి బినామీ కంపెనీలేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని తెలుగు దేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇడుపులపాయలో పుట్టి రూ.లక్ష షేర్ హోల్డర్ పెట్టుబడులతో పెటుబడి పెట్టి దాదాపు రూ.7176 కోట్లు సోలార్ ఎనర్జీ పేరుతో జగన్ కోట్లాది రూపాయలు దోచుకున్నాడని ఆరోపించారు. ఇండోసోల్ సోలార్ కంపెనీని 2022లో ఫిబ్రవరిలో ప్రారంభించి రూ. 7176 వేలకోట్లను అరబిందో, అదాని డిస్టిల్లరీస్‌కి కట్టబెట్టాడన్నారు. ఆయన ఇంట్లో పుట్టిన కంపెనీ ఆనాటికి ఎలాంటి కుంభకోణానికి తావులేదని అందులో వాస్తవం ఉందన్నారు, ఆ తరువాత జగన్ బినామీ అయిన నర్రా విశ్వేశ్వరరెడ్డి కంపెనీ వేలకోట్ల పెట్టుబడులు ఐదునెలల్లోనే ఇండోసోల్ షేర్లను 49శాతం అరబిందో గ్రూపు మిగిలిన వాటిని మరో జపనీస్ కొనేసిందన్నారు. ఇది పెద్ద కుంభకోణమన్నారు. షిర్డీసాయి, అరబిందో, అదాని, ఇండోసోల్, ఈ కంపెలన్నీ జగన్ బినామీలేనన్నారు. డిల్లీ లిక్కర్ కేసు కుంభకోణంలో శరత్‌చంద్రారెడ్డి, అరబిందో, అదాని, ఇండోసోల్ సోలార్ కంపెనీలు జగన్ భాగస్వామ్యంలో ఉన్నప్పుడు ఆయనకి అందులో వాటా లేదాని ప్రశ్నించారు. దొంగ కంపెనీలకు పెట్టుబడుల అవకాశం ఇవ్వకపోవడం చంద్రబాబు చేసిన తప్పాని ప్రశ్నించారు. లక్షతో కోట్ల రూపాయలు ఎలా సంపాదించాలో మంత్రి బొత్స సత్యనారాయణ పాఠశాలల్లో జగన్ చేత మాకు పాఠాలు చెప్పించమని వెంకటరమణారెడ్డి ఏద్దేవా చేశారు. అభివృద్ధి చేసిన చంద్రబాబుని జైల్లో ఉన్నారని, రాష్ట్రాన్ని దోచుకున్న జగన్ తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్నాడని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే షిర్డీసాయి, అరబిందో, అదాని, ఇండోసోల్ కంపెనీలపై విచారణ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. జగన్‌రెడ్డిలా లోకేష్ తండ్రి చనిపోతే తనను సీఎం చేయమని అడగలేదని, తండ్రి కోసం డిల్లీలో పోరాడేందుకు వెళ్ళాడన్నారు.

## పవిత్ర పెన్నా జలాలతో కన్యాకా పరమేశ్వరికి అభిషేకం



**నెల్లూరు,అక్టోబరు15 ప్రభాతవార్త-విద్య** దేశీశరన్న వరాత్రి దరసా ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు శ్రీ వాసవి అమ్మవారి దేవస్థానం కమిటి ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక రంగనాథస్వామి ఆలయంలోని ప్రవిత్ర పెన్నా జలాలను 500మంది మహిళలు కలశాలతో ఊరేగింపుగా వచ్చి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయ కర్తలుగా దోంతం శెట్టి కన్నయ్య శ్రేష్టి, సుశీలమ్మ , వెంకటేశ్వర్లు,సృజన, మల్లికార్జున, లక్ష్మీలు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయ గౌరవాధ్యక్షులు, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాద్ మాట్లాడుతు దశరా ఉత్సవాల్లో భాగంగా నేడు అమ్మవారికి 500 కళాశాలలో పెన్నా పవిత్ర జలాలతో అభిషేకం చేయటం జరిగింద న్నారు. ఇందుకు సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీరామ్ సురేష్, కార్యదర్శి సోమిశెట్టి రమేష్, వొమ్మిన ఈశ్వరమురళీకృష్ణ, పేర్ల జనార్ధనావు, కోట రమేష్‌బాబు, కనమర్లపూడి కళ్యాణి, జ్యోతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**తొలిరోజు శ్రీభవాని అలంకారంలో దర్శనమిచ్చిన కన్యకాపరమేశ్వరి అమ్మవారు:**

దశరా ఉత్సవాల్లో భాగంగా నగరంలోని స్థానిక సో ్టన్‌హౌస్‌పేటలో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ ్మవారు శ్రీభవాని మాతగా భక్తులకు దర్శ మిచా ్చరు. ఈ కార్యక్రమానికి నెల్లూరుజిల్లా అర్బన్ ఆర్యవైశ ్యసంఘం మహిళా విభాగం ఉభయకర్తలుగా వ్యవహరించారు. అనంతరం భక్తులకు అమ్మవారిని దర్శించి తీర్ధప్రసాదాలుస్వీకరించారు. ఈ కార్యక్ర మంలో కోట సూర్యనారాయణ పాల్గొన్నారు.

## సంగంలో ఘనంగా ప్రారంభం అయిన శరన్నవరాత్రి వేడుకలు



**సంగం అక్టోబర్ 15 ప్రభాతావార్త** మండలకేంద్రమైన సంగంలో కామాక్షితాయి,సంగమేశ్వరుని సన్నిధిలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. మహిళలు పెద్దఎత్తునపెన్నానది నుండి నదీజలాలను తీసుకొనివచ్చి ఈపూజా కార్యక్రమాలు నిర్వహిం చా రు. అర్చకులు వేదమంత్రోచ్చరణ నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను పరిరక్షించడమే రెవెన్యూ ఉద్యోగి నేరమా..




**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లోని రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పత్రికా విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిజాయితీగా పనిచేసే రెవెన్యూ ఉద్యోగి పక్షాన జిల్లా అధికార యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఎప్పుడు వారికి తోడుగా ఉంటుందని తెలిపారు. రెవెన్యూలో ఉద్యోగులను బెదిరిస్తే సహించమని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ శ్రీ కోటేశ్వరరావు రాములు, నెల్లూరు జిల్లా శాఖ తెలియజేశారు. నెల్లూరు జిల్లా సీతారాంపురం తహశీల్దార్‌గా పనిచేస్తూ కోట్లు విలువ కలిగిన ప్రభుత్వ భూమిని పరిరక్షించిన షేక్ షాజియా బేగంపై చింతగుంట శ్రీనివాస్ నెల్లూరు ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి చేసిన వ్యాఖ్యలపై ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా శాఖ ఏపీ ఆర్ఎస్ఏ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఖండించారు. చింతగుంట శ్రీనివాస్ గౌరవ న్యాయవాది వృత్తిలోకొనసాగుతూ రెవెన్యూ రికార్డులపై సరైన అవగాహన లేక న్యాయ వ్యవస్థను తప్పుదారి పట్టించి కోట్ల విలువ గల, మేత పోరంబోకు ప్రభుత్వ భూమిని దుర్వినియోగం చేయడం చట్టరిత్య నేరమని తెలియజేశారు. సీతారాంపురం మండలం సీతారాంపురం గ్రామ సర్వేనెంబరులో 1లో పూర్తి విస్తీర్ణం 431 పాయింట్ 29 సెంట్లు, మేత పోరంబోకు అడంగల్ నందు నమోదు కాబడిన ప్రభుత్వ భూమి ఉందని, ఇం దులో పది ఎకరాల భూమిని కొందరు అక్రమంగా కాజేయాలని చూస్తున్నారని చెప్పి సదరు విషయం పై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారించి సదరు ప్రభుత్వ భూమిపై వ్యక్తులు ఎలా జరిపిన వలిశెట్టి సూర్య కుమారి, కలపరెడ్డి అజిత్, శ్రీనివాసులపై క్రిమినల్ కేసు ఫైల్ చేయాల్సిందిగా తహశీల్దార్ సీతారాంపురం, సదరు రిజిస్ట్రేషన్ రద్దు చేయా ల్సిందిగా రెవెన్యూడివిజనల్ అధికారి ఆత్మకూరు వారికి ఆదేశాలను జారీ చేస్తూ ఉత్తర్వులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ సీతారాంపురం పోలీసు స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారని రెవెన్యూ డివిజనల్‌అధికారి ఆత్మకూరు వారు సబ్ రిజిష్టర్ రిజిస్ట్రేషన్ రద్దు పరుస్తూ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. నిజాయితీగా పనిచేసే రెవెన్యూ ఉద్యోగి పక్షాన ఏపీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని, జిల్లా రెవెన్యూ అధికారుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని, జిల్లా రెవెన్యూ ఉద్యోగుల మద్దతు ఉంటుందని ఏపీ ఆర్ఎస్ఏ జిల్లా శాఖ విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అలంపాటి పెంచల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దానియేల్ పీటర్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పలు డివిజన్లో నేతలతో ఎమ్మెల్యే అనిల్ ఆత్మీయ సమావేశం



**నెల్లూరు సిటీ, అక్టోబర్ 15, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని జనార్ధన్‌రెడ్డి కాలనీ టిడ్కో కమ్యూనిటీ హాల్‌లో 53,54వ డివిజన్లకు సంబంధించిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనిల్‌కుమార్, ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ 53,54వ డివిజన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డా అని, అలాంటి డివిజన్లపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. 2024లో వైఎస్సార్‌సీపీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ సఫియాబేగం, దేవరకొండ సుజాత, నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు షేక్ జమీర్, పాల్గొన్నారు.

## అంకాళమ్మ తల్లికి శ్రీ అంకాళ పరమేశ్వరీ దేవి అలంకారం



**వేపినాపి(రాపూరు),అక్టోబరు15ప్రభాతవార్త** భక్తుల కొంగుబంగారంగా వీరాజిల్లుతున్న వేపినాపి గ్రామ దేవత శ్రీ పోతుకోండ అంకమ్మ తల్లికి దశరాశ రన్న వరాత్రి ఉత్సవాలలో బాగంగా తోలిరోజైన ఆది వారం అమ్మవారికి శ్రీ అంకాళపరమేశ్వరీ దేవి అలంకారం నిర్వహించారు. ఉత్సవాలలో బాగంగా ఉదయం అమ్మవారి ఆలయం వద్ద కళశ స్థాపన, అమ్మవారి మూలవిరాట్‌కుఅభిషేకం, పూలాంగీ సేవ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి అమ్మవారికిశ్రీ అంకాళపరమేశ్వరీ దేవి అలంకారం నిర్వహం చారు. సాయంత్రం అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు,రాపూరు సొసైటీ బ్యాంకు చైర్మన్ పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి, రాధమ్మ దంపతులు, వైసిపి సీనియర్ నేత మాజీఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి దంపతులు,వైసిపి మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్ రెడ్డి,ఉవరదబండి సుబ్బారెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## కామాక్షితాయి సేవలో జిల్లా ఎస్‌పి దంపతులు



**బుచ్చి అక్టోబర్ 15 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో శరన్నవరాత్రి వేడుకలు పురస్కరించుకొని జిల్లా ఎస్‌పి డిఆర్.కె తిరుమలేశ్వర్‌రెడ్డి దంపతులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతులు జిల్లా దేవాదాయశాఖ అధికారి జె శ్రీనివాసరావు ,కార్యనిర్వహణాధికారి విరుపార్ఘుల గిరికృష్ణ, అతిధులను ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. అనంతరం వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ఎస్‌పి దంపతులకు అమ్మవారి చి త్రపటం,ప్రసాదాలు అందజేశారు. వారిని శేషవస్త్రంతో సత్కరించారు. ఆలయ అర్చకులు వేదాశ్వరచనం అందజేశారు. ఆలయంలో జరుగుతున్నఅభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. నూతన అన్న ప్రసాద భవనం, అన్న ప్రసాద విరాళం స్వీకరణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈకార్య క్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## కలశస్ధాపనతో ప్రారంభమైన శరన్నవరాత్రులు



**బుచ్చి అక్టోబర్ 15 ప్రభాతవార్త** పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో శ్రీదేవి శరన్నవరాత్రులు కలశస్ధాపనతో ప్రారంభమై య్యా యి .భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. పెన్నానది వద్ద ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యం నా యుడు పాలక మండలి సభ్యులు, ఆలయ ఇఒ విరుపార్ఘుల గిరికృష్ణా,పాలక మండలి సభ్యులు అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు నిర్వంచారు. పవిత్ర నదీ జలాలను తీసుకొని వచ్చారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.

## శ్రీ మీనాక్షి దేవి అలంకారంలో లక్ష్మీ దేవి



**రాపూరు,అక్టోబరు15ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో వున్న శ్రీ మహాలక్ష్మీ దేవికి నిర్వ హిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో బాగంగా అమ్మవారికి ఆదివారం శ్రీ మీనాక్షి దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేకంగా అబి .షేకం, పూజలు నిర్వహించి,నవరాత్రి ఉత్సవాలకు కళశ స్ధాపన నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి కుంకు మార్చన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మ వార్ల పూజలకు ఉభయకర్తగా మద్దెలమడుగుకు చెందిన రామరాజు దంపతులు వ్యవహరించారు.

## కోనలో సౌభాగ్యలక్ష్మీ దేవిగా ఆధిలక్ష్మీ దేవి

**పెంచలకోన(రాపూరు),అక్టోబరు15ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి పట్టమహిషి అయిన శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి నిర్వహిస్తున్న దశరా శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా తోలిరోజైన ఆదివారం సౌభాగ్య లక్ష్మీ దేవి అమ్మవారిగా ఆధిలక్ష్మీ దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దశరా శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగాఉదయం కళశ స్థాపన నిర్వహించారు. సాయంత్రం సౌభాగ్యలక్ష్మీ అలంకారంలో వున్న ఆదిలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేకపూజలు మూలమూర్తికి పూలాంగి సేవ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు సౌభాగ్య లక్ష్మీ దేవిగా వున్న అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. భక్తులకు కావలసిన వసతి,బోజన సౌకర్యాలనుఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి నారాయణలు పర్యవేక్షించగా స్వామి వారి పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో ఆలయ ప్రధానార్చకులు గూండ్లూరు సీతారామయ్య స్వామి, పెంచలయ్య స్వామిల ఆధ్వర్యంలో అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు నిర్వహించారు.

## కన్యకా పరమేశ్వరీ దేవిగా శ్రీ వాసవీ పరమేశ్వరీ

**రాపూరు,అక్టోబరు15ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రోత్సవాలలో బాగంగా తోలి రోజైన ఆదివారం అమ్మవారు శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో బాగంగా ఉదయం అమ్మవారి శరన్నవరాత్రోత్సవాలకు కళశ స్థాపన సందర్భంగా అమ్మవారి కళశానికి గ్రామంలోఊరేగింపు నిర్వహించారు. పెద్ద ఎత్తున అర్యవైశ్యులు వారి దుకాణాలను మూసి వేసి అమ్మవారి కళశ స్ధాపన కార్యక్రమంలోపాల్గోన్నారు. ఉదయం అమ్మవారికి నిత్య కోలువు, సహస్ర నామార్చన, కుంకుమార్చన, మహానివేదన సమర్పణ నిర్వహించారు. సాయంత్రం వాసవీ మహిళా మండలి వారిచే లలితా సహస్రనామ పారాయణం, భజనలు,పల్లకీ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవి అలంకారంలో వున్న వాసవీ మాతను దర్శించుకోని పూజలు నిర్వహించారు.

## ఎంపీ ఆదాల సమక్షంలో వైసీపీలో చేరికలు



నెల్లూరు సిటీ, అక్టోబర్ 15, ప్రభాతవార్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం మాజీ ఉపాధ్యక్షులు బండి వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి 100 వడ్డెర వర్గానికి చెందిన కుటుంబాలు నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి మద్దతు తెలుపుతూ వైఎస్సార్‌సీపీలో చేరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ఇందిరమ్మ కాలనీ, చలపతి నగర్, బీవీ నగర్, రామకోటయ్య నగర్, జ్యోతి నగర్, తదితర ప్రాంతాల నుంచి 100 వడ్డెర కుటుంబాలు ఆదివారం ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి కార్యాలయంలో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో వైసీపీ కండువా కప్పుకున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై రానున్న ఎన్నికల్లో గెలుపే అజెండాగా పని చేస్తామని వడ్డెర సంఘనేతలు తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా తనకు అండగా నిలబడేందుకు వైసీపీలో చేరిన ప్రతి ఒక్కరికి తాను అన్ని విధాల అండగా ఉంటామని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వడ్డెర సంఘీయులకు ఏ అవసరం వచ్చినా తాను అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఎంపీ ఆదాల హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించిస్తామని వడ్డెర సంఘీయులు స్పష్టం చేశారు.

వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు శ్రీనివాసులు, గుంజి సుధాకర్, పల్లాపు మస్తానయ్య, తురక మల్లిఖర్జున్, మల్లి నవీన్‌బాబు, మల్లి చిన్న అంకయ్య, అంకయ్య, మల్లి భారతి, తురక శ్రీదేవి, మల్లి శ్రీహరి, మల్లి బాలాజీ తదితరులు వైసీపీలో చేరారు.



## భూ రీ సర్వేతో ప్రజల సమస్యలు పరిష్కారం



**సీతారామపురం అక్టోబర్ 15 ప్రభాతవార్త** : భూ రీసర్వే లో ప్రజలభూసమస్యలు పరిష్కారం అవుతాయని తహసిల్దారు ఎంవికె సుధాకర్‌రావు తెలిపారు.ఆదివారం మండలంలోని నారాయణమ్మపేట రెవిన్యూ పరిధిలో భూ సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రెవిన్యూ పరంగా సమస్యలు ఎదుర్కుంటున్నప్రజలు భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చునని ఆయన సూచించారు. సర్వేయర్‌శ్రీకాంత్,విఆర్ఒ మనోహార్ ,రెవిన్యూ సిబ్బంది పాల్గోన్నారు.

## కావలి టిడిపి కార్యాలయంలో "న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం"



**కావలి అక్టోబర్ 15 ప్రభాతవార్త** : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు కావలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు ఆదివారం కావలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద "న్యాయానికి సంకెళ్లు" అనే కార్యక్రమాన్ని తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించడం జరిగింది. నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేయించి న్యాయానికి సంకెళ్లు వేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నియంతృత్వ పోకడలు దేశంమతా తెలిసేలా వారివారి చేతులకు నల్లతాడుతో సంకెళ్లలాగ కట్టుకుని నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా న్యాయానికి ఇంకెన్నాళ్లీ సంకెళ్లు చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ సియం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ప్రజలందరూ నారా చంద్రబాబునాయుడి ధర్మపోరాటానికి మద్దతుగా నిలవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షుడు బొట్లగుంట శ్రీహరినాయుడు, పట్టణ ప్రధానకార్యదర్శి జ్యోతి బాబురావు, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దావులూరిదేవకుమార్, టిడిపి నాయకులు రఫి అహ్మద్, అక్కిలి గుంట సూర్య ప్రకాష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష రూపాయలు విరాళమిచ్చిన డాక్టర్ మాశిలామణి




**వింజమూరు, అక్టోబర్15, ప్రభాతవార్త:** వింజమూరు మండల పరిధిలోని క్రైస్తవ సోదరులకు సంబంధించిన సమాధుల తోట అభివృద్ధికి విశ్రాంత డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ మాశిలామణి లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. శనివారం రాత్రి స్థానిక పంచాయతీ పరిధిలోని దైవాత్మ ప్రార్ధనా మందిరంలో ఏర్పాటు చేసిన పాస్టర్స్ ఫెలోషిప్ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వింజమూరు మండలంలోని క్రైస్తవ సోదరులు తమ సామాజికవర్గానికి సమాధుల తోట మంజూరుకు మండలంలోని పాస్టర్‌లు చేసిన కృషి ఫలితంగా రెండు ఎకరాల భూమిని కేటాయించడం పాస్టర్ల ఐక్యతను చాటుతుందన్నారు. ఐకమత్యంగా ప్రజలకు సేవలందిస్తూ మరింతగా ముందుకు సాగాలని ఆయన కోరారు. పాస్టర్ల అభ్యర్థన మేరకు తమ కుటుంబ సభ్యులు తోట అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళంగా అందిస్తామన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు , పండ్లు , మందులను డాక్టర్ మాశిలామణి, ఆయన కుమార్తె ప్రీతికలు పంపిణీ చేశారు . ఈకార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవాధ్యక్షులు పి.ఆర్.ఏసుదాసు, అధ్యక్షులు పి.ఆర్.బాలసుందరం, కార్యదర్శి పి.ఆర్.యాకూబ్, ఎక్స్ మెంబర్ పి.ఆర్.జయరాజ్, పి.ఆర్.జాషువా, పి.ఆర్ అబ్రహాం, పి.ఆర్.ప్రభుకుమార్, పి.ఆర్.ఏలియా, పి.ఆర్.వినయ్‌కుమార్, పి.ఆర్.సుజిత్ , క్రైస్తవులు పాల్గొన్నారు.

## బిజెపి నేతలను విమర్శించే స్థాయి విజయసాయిరెడ్డికిలేదు



**వింజమూరు, అక్టోబర్15, ప్రభాతవార్త:** రాష్ట్ర బిజెపి అధ్యక్షులు దగ్గుపాటి పురంధరేశ్వరిని విమర్శించే స్థాయి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డికి లేదని ఉదయగిరి నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ కదిరి వెంకటరంగారావ్ పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకుడు విజయ్‌సాయిరెడ్డి పురంధరేశ్వరిని విమర్శించే స్థాయి లేదన్నారు. విజయ్‌సాయిరెడ్డి రాజకీయాల్లోకి రాకముందే జగన్ ఎ-1 నిందితుడిగా ఉన్న పలు ఆర్థిక నేరాల్లో ఎ-2 నిందితుడిగా ఉన్న నువ్వు పురంధరేశ్వరిని విమర్శించే స్థాయి కాదన్నారు. జగన్మోహన్‌రెడ్డి తన తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఒక ఆడిటర్‌గా జీవితం సాగించి అనేక సూట్‌కేస్ కంపెనీలు తయారు చేసి ప్రభుత్వం నుండి లబ్ధి పొందిన వ్యక్తుల నుండి సూట్‌కేసుల కంపెనీ ద్వారా నిధులు మళ్ళించి దాదాపు లక్షకోట్ల రూపాయలను దోచుకున్న తోడుదొంగలన్నారు. పురంధరేశ్వరిని విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. నీతి నిజాయితీకి మారుపేరుగా ఉన్న రాష్ట్ర అధ్యక్షురాలు తన రాజకీయ జీవితంలో ఏనాడూ ఎటువంటి అవినీతి మరక లేకుండా జాతీయ స్థాయిలో రాష్ట్ర అభివృద్ధి కి కృషి చేస్తున్నా రన్నారు. ఇకనైనా నిజాయితీపరులను విమర్శించడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. భవిష్యత్తులో ఎప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో, కేంద్రంలో అత్యధిక స్థానాలను కైవశం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## తిరుమలా నగర్‌లో నవరాత్రి ఉత్సవాలు



**వింజమూరు, అక్టోబర్15, ప్రభాతవార్త** :వింజమూరులోని తిరుమలానగర్‌లో వేంచేసియున్న శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆదివారం శాస్త్రోక్తంగా అర్చకులు అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా సేనాధిపతి విశ్వక్సేనుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైకానాసా ఆగమ మోక్తంగా అంకురార్పణ చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలు, పూలతోరణాలతో అలంకరించారు. శ్రీవారికి అమ్మవార్ల కు ఆలయంలో పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. హిందూ పురాణాల్లోని అపురూప ఘట్టాలను అర్చకులు వివరించారు. ఉభయదాతలు రాతికోటి తిరుమలయ్య-సుజాత , రాతికోటి కళ్యాణ్‌కుమార్-హేమలత దంపతులు అంకురార్పణకు కావాల్సిన పూజాసామాగ్రిని సమకూర్చారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు తిరుమలాచార్యులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఉభయాన్ని తీసుకెళ్ళారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## బైక్ అదుపుతప్పి బోల్తాపడి ఒకరు మృతి



**కావలిరూరల్ అక్టోబర్ 15 ప్రభాతవార్త** : కావలి రూరల్ మండలం తుమ్మలపెంట సెంటర్‌వద్ద తన్నీరు మధుబాబు(32) మోటారుబైక్‌పై వెళుతుండగా బైకు అదుపుతప్పి బోల్తాపడి మృతిచెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు కావలి వైకుంటపురం పెంకుల ఫ్యాక్టరి సంఘానికి చెందిన గుంజి శ్రీనివాసులు కావలి మున్సిపాలిటినందు స్వీపర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం గ్రామంలో అతనికి రావల్సిన బాకీనగదు నిమిత్తం అతనియొక్క మోటారుబైక్ పై వెళుతుండగా అదే మున్సిపాలిటీలో పనిచేస్తున్న మధుబాబునుకూడా వెంట తీసుకెళ్లడం జరిగింది. తుమ్మలపెంట సెంటర్ దగ్గరకు వచ్చే సరికి మోటార్‌బైక్ నుడుపుతున్న మధుబాబు ముందు వెళుతున్న ఆటోను తప్పించబోయి అదుపు తప్పి మోటారుబైక్‌ను పడవేయడం జరిగిందని, ఈ ప్రమాదంలో మధుబాబుకు బలమైన గాయాలయి అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది. గుంజి శ్రీనివాసులును గాయాలు తగలడం వలను కావలి ఏరియా హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించడం జరిగింది కావలి రూరల్ ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలియచేశారు.

## శివాలయంలో దసరా బ్రహ్మోత్సవాలు ప్రారంభం




**వింజమూరు, అక్టోబర్15, ప్రభాతవార్త:** వింజమూరులోని శ్రీగంగా సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కలశస్థాపన, అంకురార్పణ గావించారు. ఉదయాన్నే ప్రత్యేక పూజలు, పుణ్యాహవచనం , శివునికి రుద్రాభిషేకం, అమ్మవారికి కలశ పూజను శివాలయ ప్రధానార్చకులు ఫణిస్వామి నిర్వహించారు. సాయంత్రం లలిత సహస్రనామార్చన , కుంకుమార్చన, అన్నపూర్ణాదేవికి పల్లకీసేవ నిర్వహించారు. శరన్నవరాత్రి లో మొదటిరోజు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా వైఆర్ జూనియర్ కళాశాల వ్యవస్థాపకులు దివంగత రాజా సత్యనారాయణ సతీమణి ప్రమీల, ఆయన కుమారులు డాక్టర్ రాజా నర్శింహరావ్, డాక్టర్ కరుణశ్రీ, రాజా పవన్‌కుమార్, బాలసుధ దంపతులు వ్యవహరించారు.

## బాబు బయటకు రావాలి - జగన్ జైలుకు పోవాలి

**వింజమూరు, అక్టోబర్15, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జైలు నుండి బయటకు రావాలని , రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ జైలుకు పోవాలని న్యాయానికి సంకెళ్ళు నిరసన కార్యక్రమంలో వింజమూరు టిడిపి నాయకులు నిరసన తెలిపారు. ఆదివారం పాతబస్టాండ్ సెంటర్‌లో టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కోదూరు నాగిరెడ్డి, ఉదయగిరి మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ దంతులూరి వెంకటేశ్వరరావ్ ఆధ్వర్యంలో చేతులకు సంకెళ్ళు వేసుకొని పార్టీనాయకులు, కార్యకర్తలతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలే చంద్రబాబు నాయుడు అరెస్టును పెద్ద ఎత్తున ఖండిస్తున్నారని , ఈరాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపు ధోరణితో ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడును ఎఫ్ఐఆర్‌లో పేరు లేనిదే అరెస్ట్ చేసి జైలుకు పంపడం బాధాకరమన్నారు. చంద్రబాబు పాలనలో నీతి, న్యాయం రెండు కళ్ళ వలె పాలించాడన్నారు. 14సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పనిచేసి జెట్ కాటగిరిలో ఉన్న ప్రతి పక్షనాయకుడిని కేవలం కక్షపూరితంగానే అరెస్ట్ చేశారన్నారు. జైల్లో చంద్రబాబు స్కిల్ అలర్జీతో బాధపడుతున్నా పట్టించుకొనకుండా ఆయనకు ప్రాణ హాని తలపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వ్యక్తి కోసం జిల్లాలు, రాష్ట్రాలే కాకుండా దేశాలన్నీ చంద్రబాబు నాయుడు అరెస్ట్ అక్రమమని వెలుగెత్తి చాటుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు గూడా నరసారెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లునాయుడు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్‌బాషా, మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ గురజాల వాసునాయుడు, బిసి సెల్ అధ్యక్షులు నీలం పెరుమాళ్ళు, తిరుపతాచారి , పట్టణ మాజీ అధ్యక్షుడు మంచాల శ్రీనివాసులునాయుడు, మాజీ ఎస్సీసెల్ అధ్యక్షుడు పెద్దేటిచెన్నయ్య, నియోజకవర్గ ఐ టిడిపి నాయకులు ఆరికొండ శ్రీనివాసులు, నాయకులు ఏగినేని శ్రీనివాసులు, చావా మహేంద్ర, ఎం.వెంకటేశ్వర్లు యాదవ్, చెన్నుపాటి ప్రసాద్, పాములపాటి మాల్యాద్రి , వెంకటేశ్వర్లు, మాధవ, జనసేన యువత షేక్ ఇమ్రాన్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## సహనం నశించిందా తట్టుకోలేవు జగన్



**నెల్లూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** : తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సహనం నశించిందంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నువ్వు తట్టుకోలేవని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు. ఆదివారం నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ కూడలిలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు న్యాయానికి సంకెళ్ళు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ జగన్ నువ్వు శాడిజన ఆలోచనలను ఆపాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందన్నారు. కావాలనే కక్ష కట్టి చంద్రబాబుని జైల్లో పెట్టించాడని ఆయన ఆరోపించారు. చంద్రబాబు కుటుంబసభ్యులను కూడా జగన్ మానసిక క్షోభకు గురి చేస్తున్నాడని మండిపడ్డారు. చంద్రబాబుకి ప్రాణహాని ఉందని, అందులో భాగంగానే ఆయన ఆరోగ్యానికి సంబంధించి సరైన వైద్యాన్ని కూడా జైల్లో అందించడం లేదని కోటంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ప్రజలు కూడా ఆందోళనలో ఉన్నారన్నారు. త్వరలోనే చంద్రబాబు కడిగిన ముత్యంలా జైలు నుంచి విడుదల అవుతారన్నారు. వైసీపీ త్వరలోనే అటకెక్కనుందని, టీడీపీ అధికారంలోకి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్ళపాక అనూరాధ, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ.

## విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన విద్యాదాత డి.ఆర్




**కావలి అక్టోబర్15 ప్రభాతవార్త** : లక్షలాది మంది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన విద్యా ప్రదాత డాక్టర్ స్వర్గీయ దొడ్ల రామచంద్రారెడ్డి(డి.ఆర్) అని ప్రముఖ న్యాయవాది యం బాబురావు తెలియచేశారు. డిఆర్ విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో కావలి వెంగళరావు నగర్‌లోని డిఆర్ విశ్వోదయ సేవాసమితి కార్యాలయంలో ఆదివారం 60 మంది నిరుపేద వృద్ధులకు 70వేలు రూపాయలు విలువచేసే బియ్యం, నిత్యావసర సరుకులు ఉచితంగా పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది బాబురావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యాదాత డిఆర్ పేరుమీద పేద వృద్ధులను ఆదుకుంటున్న వారి కుమారులు వినయ్‌కుమార్‌రెడ్డి, విద్యాధర్ కుమార్‌రెడ్డిలకు అభినందనలు తెలియచేశారు. మంచి విద్యతోపాటు సమాజానికి సేవచేయడం గొప్ప విషయమని ఈ కార్యక్రమంలో విద్యార్థులు కూడా భాగస్వాములను చేస్తూ వారిలో కూడా సామాజిక స్పృహ, సేవాభావం కలుగచేస్తున్నారని తెలియచేశారు. తాను విశ్వోదయ, జవహర్‌భారతి పూర్వవిద్యార్థి అయినందుకు ఎంతో గర్వపడుతున్నానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, సేవాసమితి డైరక్టర్ కూనం తాతిరెడ్డి, రామ్‌సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహర రెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, విష్ణు, సతీష్ సింగ్, రంగనాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



**అనంతసాగరం, అక్టోబర్15, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిలకు చెందిన పంచేటి మస్తాన్‌ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన విషయం విదితమే. మాస్తన్ 1998-99 లో 10వ తరగతి సోమశిల జడ్పీ హైస్కూల్లో చదివాడు. ఆ బ్యాచ్ స్నేహితులు ఆదివారం మాస్తన్ కుటుంబ సభ్యులను కలసి 31వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. ఈసందర్భంగా స్నేహితులు ఉడతా నాగరాజు మాట్లాడుతూ మస్తాన్ ఆకస్మిక మరణం తమకు ఎంతో బాధాకరమని, మస్తాన్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మిత్రులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామశక్తి అలంకారంలో కలువాయమ్మతల్లి



**కలువాయి అక్టోబర్ 15 ప్రభాతవార్త** : దేవిశరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం నుండి ప్రారంభం అయిన ఈ కార్యక్రమాలలో కలువాయి గ్రామశక్తి స్వరూపిణి శ్రీకలువాయమ్మ తల్లి అమ్మవారు శాంతిస్వరూప దివ్యదర్శన అలంకారంలో గ్రామదేవత భక్తులకు దర్శనమిచ్చింది.ఇందులో భాగంగాఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, అష్టోత్తం సహస్రనామపూజా కార్యక్రమాలు నిర్వహిం చారు.సాయింత్రం అమ్మవారికి పల్లికి సేవ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. భవానీదీక్ష చేపట్టిన స్వాములు,మహిళలు అమ్మ వారి ప్రదక్షణ కార్యక్రమాలు నిర్వహించి భక్తి శ్రద్దలతో అమ్మవారికి పూజలు నిర్వహి ంచారు. ఉభయకార్యక్రమాల అనంతరం ఉభయ కర్తలు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కు మార్‌రెడ్డితోపాటు అమ్మవారి భక్త బృందం ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు .మొదటిరోజు జరిగిన ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆలయ అర్చకులు వ్యవహారించారు.





## పవిత్ర పెన్నా జలాలతో కన్యాకా పరమేశ్వరికి అభిషేకం









ఫోటోలు నందా మాల్యాద్రి

## వైయస్ఆర్‌టియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి మునీర్‌జాన్‌ను సత్కరించిన వైసిపి నేతలు



**కావలి రూరల్ అక్టోబర్ 15 ప్రభాతవార్త :** ఇటీవల వైయస్ఆర్‌టియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శిగా షేక్ మునీర్‌జాన్ కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆశీస్సులతో ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం కావలి పట్టణంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, తిరువీధి ప్రసాద్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, దస్తగిరి బాష, ఖమర్‌బాబు, నాగాచారి, మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి యువతరానికి స్ఫూర్తిదాత డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం



**కావలి రూరల్ అక్టోబర్ 15 ప్రభాతవార్త :** భారతదేశపు ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్త, భారత 11వ రాష్ట్రపతి డాక్టర్ అవుల్ ఫకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం నేటి యువతరానికి స్ఫూర్తిదాత అని స్వచ్ఛంద సంస్థల గౌరవ అద్యక్షులు షేక్ ఖాదర్‌బాషా తెలియచేశారు. కావలి విశ్వశాంతి పాఠశాలనందు స్వచ్ఛంద సంస్థల గౌరవ అద్యక్షులు షేక్ ఖాదర్ బాషా ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొని దివంగత ఎపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం 15.10.1931 వ సంవత్సరంలో తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలోని ఒక పేద తమిళ ముస్లిం కుటుంబంలో జన్మించడం జరిగిందన్నారు. ఎన్నోకష్టాలుపడి చదువుకుని కొంతకాలం పేపర్‌బోయ్‌గా కూడా పనిచేశారన్నారు. మద్రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి నుండి ఏరోస్పేస్, ఇంజనీరింగ్ పట్టా పొందారన్నారు. ఉన్నత విద్యావంతులుగా ఎదిగి అత్యున్నత పురస్కారాలు పద్మభూషణ్, పద్మవిభూషణ్, భారతరత్నలతో పాటు 16 డాక్టరేట్స్‌ను పొందడం జరిగిందన్నారు. వారి జీవితమంతా దేశానికే అంకితం చేశారన్నారు. "కలలు కనండి కలలు సాకారం చేసుకోండి" మీరు మంచి విద్యావంతులై అన్ని రంగాలలో రాణించాలని ఆయన ఉద్బోధించారు. 27.07.2015న ఏ విద్యార్థులను ఎక్కువ ఇష్టపడుతారో షిల్లాంగ్‌లోని ఎఐయంయస్‌లో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సమయంలో గుండెపోటుతో కన్నుమూశారని తెలియచేశారు. వారి మరణం వలన ప్రపంచం యావత్తు ప్రపంచం దిగ్భ్రాంతికి గురైందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంటెంట్ రమణయ్య, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ప్రసాద్‌రావు, ఘంటసాల రామచంద్రయ్య, మాలకొండారెడ్డి, దిలీప్‌కుమార్, టిసి మాల్యాద్రి, మొఘల్ సలీంబేగ్, మహ్మద్ రఫి, గంగపట్నం సురేంద్ర, మధుసూధన్‌రావు, నందిపాటి రమేష్, బ్రహ్మయ్య, కిరణ్‌కుమార్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామీ....దర్శనానికి దారేది స్వామీ!
## దారి సౌకర్యంలేక భక్తుల ఇక్కట్లు



**వలేటివారిపాలెం అక్టోబరు 15,ప్రభాతవార్త ;** వలేటివారిపాలెం సమీపంలో పామూరు రోడ్డు వైపు 167బి జాతీయ రహదారి పక్కన గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లడానికి దారి సౌకర్యం లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారు.ఈ ఆలయం ఎంతో పురాతన ప్రాశస్త్యం గల ఆలయం. వలేటివా రిపాలెం, చుండి, అయ్యవా రిపల్లె, కాకర్లపాలెం ,పోలినేనిచెరువు, పోలినేనిపా లెం,అమ్మపాలెం రామచంద్రాపురం, అంకభూపా లపురం, లింగపాలెం, రోళ్లపాడు, బంగారక్కపాలెం,ఉప్పలపాడుతోపాటు లింగసముద్రం మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు స్వామివారిని పూజిస్తుంటారు.ఆదివారం,మంగళవారం స్వామివారికి ప్రత్యేకంగా దర్శనం చేస్తుంటారు.స్వామివారిని చిత్తశుద్ధితో పూజిస్తే భక్తుల మనోరథాలు వెంటనే పలిస్తాయని భక్తుల నమ్మకం. దీంతో దశాబ్దాలుగా భక్తులు స్వామి వారికి పూజాకార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.ప్రస్తుత ఈ ఆలయనిర్వహణ వలేటివారిపాలెం గ్రామస్తుల ఆధ్వర్యంలో నడుస్తుంది.ఆలయ ప్రాంతంలో పలువురు భక్తులు బోర్ వేయించారు.గుడి ఆవరణను మెరుగుపరచారు.ప్రతి ఏడాది హనుమజ్జయంతి సందర్భంగా లక్షలాది రూపాయలు వెచ్చించి స్వామివారికి తిరునాళ్ల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుంటారు.ఇంత ప్రాదాన్యతగల ఈ ఆలయం పొలాల్లో ఉంది. ప్రస్తుతం గుడి చుట్టూ గల పొలాన్ని ట్రాక్టర్‌తో దున్నడంతో దారి లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామస్తులుతోపాటు అధికారులు ఈ విషయాన్ని పరిశీలించి భక్తుల ఇబ్బందులను తొలగించాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ పొంగళ్ళు

**జలదంకి,అక్టోబర్15,ప్రభాతవార్త ః** అమ్మలుగన్న అమ్మ పిలిచిన పలికే కల్పవల్లి గ్రామ దేవత పోలేరమ్మ పొంగళ్ళు ఆదివారం జలదంకి మండలం జమ్మలపాళెంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.స్థానిక చురువు కట్టమీద వేంచేసివున్న అమ్మవారి దేవాలయం భక్తులతో కిక్కిరిసిందిగ్రామ యాదవరాజులు సాంప్రదాయ బద్ధంగ గత నాలుగురోజులనుంచి అమ్మవారకి సద్దిపోయడం వంటి పూజాకార్యక్రమాలు నిర్వహించి చివరి రోజు పొంగళ్ళు అత్యంత వేడుకగ కార్యక్రమం చేపట్టారు.మహిళలు పెద్దసంఖ్యలో నైవేద్యాలు తలపైపెట్టుకొని మేళతాళాలు,డప్పువాయిద్యాలు,బాణాసంచాపేలుళ్ళమద్య అమ్మవారకి ప్రదక్షణ చేశారు. ప్రధానపూజారి ప్రసాద్ ఆతల్లికి సాంబ్రాణి వంటి సాంప్రదాయం చేస్తూ ముందుకు కదులుతుంటే పెదకాపు తదితరులు వెంటరాగ గణాసారులు పూనకాలతో ఊగిపోయారు.అమ్మవారికి యాట,కోడిపొంగళ్ళకు సెలవు కోరగ పెద్దలు సెలవు,అనుమతులిచ్చారు.అనంతరం అమ్మవారకి నైవేద్యాలు సమర్పించి అమ్మవారి దర్శనానికి క్యూకట్టారు. తనివితీరా ఆతల్లిని కనులారా చూచి తరించారు.ఈసందర్భంగ గ్రామంలో ఆద్యాత్మికశోభ సంతరించుకుంది దశరా నవరాత్రులు మొదలైనవేళ పుట్టిళ్ళకు ఆడపడుచులు,బంధుమిత్రులు తరలివచ్చి ఈవేడుకను ఆస్వాదించారు.పల్లె భక్తి భావంతో మునిగిపోయింది.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

## కాపు సంక్షేమ ఉపాధ్యక్షులుగా దిలీప్‌కుమార్.



**కలిగిరి, అక్టోబర్15, ప్రభాతవార్త ;** కలిగిరికి చెందిన క్రిష్టంశెట్టి దిలీప్‌కుమార్ కాపుసంక్షేమ సంఘ ఉదయగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా నియమితులైనారు. ఈ విషయంధిలీప్‌కుమార్ తెలిపారు.ఈసందర్భంగా దిలీప్ మాట్లాడుతూ జనసేన అదినేత పవన్ కల్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ ఇప్పటివరకూ పార్టీని ముందుకు తీసుకు పోవడంలో తనవంతు కృషి చేశానన్నారు. నాసేవకు గుర్తించి పార్టీపెద్దలు తనను కాపుసంక్షేమ సంఘానికి ఈ నియోజకవర్గంలో ఉపాద్యక్ష పదవి ఇచ్చి గౌరవించడం ఎప్పటికీ మరచిపోని విషయవన్నారు.మాజీ మంత్రి హరిరామ జోగయ్య ఏర్పాటు చేసిన కాపు సంక్షేమ సంఘంలో తనకు అవకాశం కల్పించడం పట్ల ఆయనకు తన కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.అదేవిదంగా కాపు సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షులు సుదామాదవ్‌గారికి, డాక్టర్ ప్రభాకర్‌నాయుడు,జనసేన జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్, అళహరి సుదార్, నియోజకవర్గ అద్యక్షులుగా ఎన్నుకోబడిన సహచరులు నిమ్మలపల్లి రాముకు తమ కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో కాపులకోసం, జనసేన పార్టీకోసంమరింత కష్టపడి పవన్ కాల్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు కృషిచేస్తానన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగ మారెళ్ళ బ్రహ్మారెడ్డి



**జలదంకి,అక్టోబర్15,ప్రభాతవార్తః**భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యదర్శిగ మారెళ్ళ బ్రహ్మారెడ్డి నియమితులైనాడు.ఈమేరకు జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు.ప్రస్తుతం మండల పార్టీ అధ్యక్షులుగ పనిచేస్తున్న బ్రహ్మారెడ్డికి ఆపదవి వరించడంపై పలువురు పార్టీనేతలు మిత్రులు ఆయనకు అభినందనలు తెలిపారు.విద్యార్ధి దశనుంచే ఎ.బి.వి.పి లీడర్‌గ అనంతరం పలు పార్టీపదవులు సమర్ధవంతంగ నిర్వహించిన మారెళ్ళకు అపార అనుభవంవుంది.పదవులకు వన్నెతెస్తూ తన భాద్యతలను అత్యంతనేర్పుగ నిర్వహించి వివాదరహితుగుగ ఆయన పేరుగడించాడు.పార్టీ అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తున్న బ్రహ్మారెడ్డికి భవిషత్‌లో మరిన్న పదవులు అలంకరించాలని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

## హాట్రిక్ ఎం.ఎల్.ఎగ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విజయం సాధించాలి



**కావలి(రూరల్),అక్టోబర్15,ప్రభాతవార్త ః** కావలి ఎం.ఎల్.ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి రానున్న ఎన్నికల్లో అత్యదిక మెజారిటీతో హాట్రిక్ విజయం సాధించి రాష్ట్ర మంత్రి కావాలని కావలి ఎ.ఎమ్.సి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్ తెలిపారు.కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం సమీపంలో వేంచేసియున్న శ్రీముందర పొట్టెమ్మతల్లి ఆలయంలో కావలి ఎం.ఎల్.ఎ అత్యధిక మెజారిటితో హాట్రిక్ విజయం సాదించాలని సన్నిబోయిన ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన,గంధపుపూజ,పాలాభిషేకం,నూటొక్క కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి ఘనంగ పూజలు చేశారు.ఈసందర్భంగ ప్రసాద్‌యాదవ్ మాట్లాడారు.అమ్మలుగన్న అమ్మ శ్రీముందరపొట్టెమ్మ తల్లి ఆశీస్సులతో ఎం.ఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమారెడ్డి విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈకార్యక్రమంలో జట్.పి.టి.సి సభ్యులు జంపాని రాఘవులు,ఎం.ఎం.సి డైరెక్టర్ ఒగిరాల సుధాకర్,మండల జెఎసి కన్వీనర్ నాగన్నగారి శ్రీనివాసులు,వై.సి.పినాయకులు కోటయ్య,తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**బిట్రగుంట,అక్టోబర్15,ప్రభాతవార్తః** మండలకేంద్రమైన బోగోలు రాజావీధిలోని స్వర్గీయ అమర బచ్చు చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీషిరిడి సాయి బాబ మందిరంలో ఆదివారం వైభవంగ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైనాయి.ఈఉత్సవాలు 9రోజులపాటు 9అలంకారాలతో ప్రతిరోజు ఉభయకర్తల చేతులమీదుగ గణపతిపూజ,మండపారాధన,అమ్మవారికి విశేషపూజలు మంగళహారతి,తీర్థప్రసాదాల వినియోగం వంటి కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నట్లు అమరా బచ్చు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిది డాక్టర్ ఆనందసాగర్ తెలిపారు.ఈఏడాది శరన్నవరాత్రి ఉత్సవాల్లో కొత్తగ దాతల సహకారం సాయీ సేవకుల ఆద్వర్యంలో బొమ్మల కొలువుకూడాఏర్పాటుచేసినట్లు తెలిపారు. తొలిరోజు ఉత్సవాలలో భాగంగ అమ్మవారికి శ్రీస్వర్ణాలంకృత కనకదుర్గాదేవి అలంకారాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగ జె మధు సూదన్ రావు దంపతులు,గోపిశెట్టి వెంకయ్య దంపతులు నిర్వహించారు.

## గ్రంథ పఠనం వలన అనేక ఉపయోగాలు



**కోవూరు,అక్టోబర్15 ప్రభాతవార్త :** కోవూరులోని శాఖా గ్రంథాలయంలో దసరా క్యాంప్ సందర్భంగా విద్యార్థులకు బుక్ రీడింగ్ , తదితర అంశాలపై అవగాహన కలినపంచే కార్యక్రమాన్ని లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పి. రంగారెడ్డి, కె. నాగిరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు దసరా సెలవు దినాలను వృథా చేసుకోకుండా గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం, మహనీయుల జీవిత చరిత్రలను పూర్తిగా ఆకళింపు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగి సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## వైభవంగా నాగవరపమ్మ ఉత్సవాలు ప్రారంభం



**కోవూరు,అక్టోబర్15 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న గ్రామదేవత శ్రీ నాగవరపమ్మ దేవస్థానంలో ఆదివారం అమ్మవారి ఉత్సవాల సందర్భంగా కలశస్థాపన కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొత్తం 9 రోజులపాటు అమ్మవారికి వివిధ అలంకారాలతో భక్తులకు దర్శనమిస్తారని ఆలయ నిర్వాహక కమిటీ నాయకులు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.

## టిడిపి ఆద్వర్యంలో న్యాయానికి సంకెళ్ళు పేరుతో నిరసన

**బిట్రగుంట,అక్టోబర్15,ప్రభాతవార్తః**మండలకేంద్రమైన బోగోలులో ఆదివారం రాత్రి రాష్ట్ర టిడిపి అదిస్టానవర్గం పిలుపుమేరకు మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయపార్టీ అద్యక్షుడు నారా చంద్రబాబునాయుడ్ని అక్రమ కేసులో అరెస్ట్‌చేసి నిర్భందించడాన్ని నిరసిస్తు న్యాయానికి సంకెళ్ళు పేరుతో టిడిపి శ్రేణులు నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని వారు నిరసిస్తు వ్యవస్థలను తమ చేతులలోకి తీసుకొని అక్రమ కేసులు బనాయించి రిమాండ్‌కు పంపారని ఆరోపించారు.ఈకార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎల్ సుదీర్‌తోపాటు పలు పార్టీ అనుంబంద శాఖల భాద్యులు నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇకనైనా మారండి



**కోవూరు,అక్టోబర్15 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీలుగా, కేడీలుగా , అనుమానితులుగా రికార్డు కెక్కిన వారు అకనైనా తమ తీరు మార్చుకుని సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ పేర్కొన్నారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం రౌడీ మేళా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సమాజంలో వివిధ కారణాల మూలంగా రౌడీలుగా కేడీలుగా ముద్ర పడిన వారు తమ తీరు మార్చుకుని సన్మార్గంలో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు.

## యువత పెడదారిన పయనించవద్దు
## మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు -



**కోవూరు,అక్టోబర్15 ప్రభాతవార్త :** రాత్రి వేళల్లో రహదారిపై మద్యం సేవించి వాహనాలు నడిపే వాహన చోదకులపై శాఖపరంగా కఠినచర్యలు తప్పవనికోవూరు సీఐ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సర్కిల్ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సర్కిల్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక దృష్టిసారించి గుర్తించి వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నామన్నారు. మద్యం సేవించి రాత్రి వేళలో వాహనాలు నడిపితే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అదే విధంగా బహిరంగ ప్రదేశాల్లోమద్యం సేవించి వారిపై కూడా శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. . గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు తిరుగుతుంటే అటువంటి వారి సమాచారాన్ని సమీపంలో ఉన్న పోలీస్‌స్టేసన్‌కు చేరవేయాలన్నారు

## జలదంకిలో టిడిపి న్యాయానికి సంకెళ్ళ నిరసన



**జలదంకి,అక్టోబర్15,ప్రభాతవార్తః**మండల కేంద్రమైన జలదంకిలో ఆదివారం రాత్రి తెలుగుదేశంపార్టీ న్యాయానికి సంకెళ్ళ నిరసన కార్యక్రమం చేపట్టింది.పార్టీ మండల అధ్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి ఆద్వర్యంలో స్తానిక ఆర్.టి.సి బస్టాండ్ సెంటర్‌లో వారుచేతులకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన చేశారు. ఈసందర్భంగ మధుమోహన్‌రెడ్డి మాట్లాడుతు తమ అదినేత నారా చంద్రబాబునాయుడ్ని అక్రమంగ అరెస్ట్ చియించి సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డి నియంత పోకడలకు దిగారని ఆరోపించాడు.చంద్రబాబు ధర్మ పోరాటానికి మద్దతుగ తమ నిరసన అన్నారు.ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్‌నేత వంటేరు జయ చంద్రారెడ్డి, మాజీ అధ్యక్షుడు పూనూరు భాస్కర్‌రెడ్డి,మాదిరెడ్డి సుబ్బారెడ్డి,కంచర్ల వినోద్‌నాయుడు ,ఏగూరి రఘు ,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుకుకాదు సంకెళ్ళు- ప్రజాస్వామ్యానికి సంకెళ్ళు



**బుచ్చి అక్టోబర్ 15 ప్రభాతవార్త :** ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని,చంద్రబాబునాయుడ్నికావాలనే అరెస్టు చేయించారని టిడిపి కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని అంబేద్కర్ విగ్రహారంవద్ద చేతులకు నల్లరిబ్బన్లు సంకెళ్ళు లాగా కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని సైతం తుంగలో తొక్కారని ఆయన ఆరోపించారు.జైలులో ఉన్న చంద్రబాబు నాయుడుకి ఎటువంటి వసతులు కల్పించకుండా కక్షపూరితంగా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించా రు. చంద్రబాబునాయుడ్ని అరెస్టు చేస్తే తెలుగుదేశం పార్టీ లేకుండా పోతుందన్న దుర్బుద్ధితో చంద్రబాబునాయుడ్ని అరెస్టు చేశారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నిచేసినా చంద్రబాబునాయుడుకి ప్రజల ఆశీస్సులు ఉన్నాయని ఆయన కడిగిన ముత్యంలాగా బయటకు వస్తారని అన్నారు. స్కిల్‌డ వలప్‌మెంట్‌కేసులో ఆయనకు సంబంధం లేదు, అలాగే రింగ్‌రోడ్డులో ఆయన సంబంధం లేదు, ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరు కూడా నమోదు కాలేదు కావాలనే కక్షతో ఆయనను అరెస్టు చేశారని విమర్శిం చారు.రానున్నరోజులలో ఉద్యమాలు మరింత తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీనేడు 7 లక్షల మంది కార్యకర్తలతో ఎంతో బలంపేతంగాఉందని అన్నారు.త్వరలోనే వైసిపి పాలనకు ప్రజలు చరమగీతం పాడనున్నారని వారు స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండలపార్టీ అద య్యక్షులు ఎం.వి శేషయ్య,బత్తల హరికృష్ణా,రామానాయుడు, తాళ్ల నరసింహస్వామి, దొడ్ల కోదండరామిరెడ్డి,దుగ్గిశెట్టిహరినాద్,బండ్ల కొండయ్య, మైనారీ ్ట నాయకులు అక్తర్,సర్దార్‌భాయి,జూగుంట పురుషోత్తమ్,నియోజకవర్గం మహిళా అద్యక్షురాలు జూగుంట స్నేహలత, మహిళా నాయకురాలు కొర్రపాటిమంజులానాయుడు,మాల్యాద్రి,వింజం మహేష్‌నాయుడు, తెలుగు యువత నాయకులు మహేష్,

## నారా చంద్రబాబునాయుడుని వెంటనే విడుదల చేయాలి



**కావలి రూరల్ అక్టోబర్ 15 ప్రభాతవార్త :** జాతీయ తెలుగుదేశం పార్టీ అద్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమ అరెస్టునుండి వెంటనే విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాద్యక్షులు, ముసునూరు విభిన్న ప్రతిభావంతుల కాలనీ అద్యక్షులు మండవ వెంకట్రావు తెలియచేశారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం "న్యాయానికి సంకెళ్లు" కార్యక్రమంలో భాగంగా మండవ వెంకట్రావు చేతులకు సంకెళ్లు వేసుకుని సైకో పోవాలి సైకిల్ రావాలి జై చంద్రబాబునాయుడు అంటూ నినాదాలు చేస్తూ నినాదాలు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ ఫలాలు అందాలన్నా, పోలవరం, అమరావతి పూర్తి చేయాలన్నా, సైకో జగన్‌మోహన్‌రెడ్డి మూసివేసిన పాఠశాలలను పునరుద్ధరించాలన్నా, ఎంతోమందికి ఉపాధి కల్పించాలన్నా రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని గెలిపించుకోవాలని తెలియచేశారు.

## డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలను తెలియచేయాలి



**కావలి అక్టోబర్ 15 ప్రభాతవార్త** భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలను భావితరాలకు తెలియచేసి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలియచేశారు. డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ 91వ జయంతి సందర్భంగా ఆదివారంకావలి పట్టణంలోనిజండాచెట్టు సెంటర్‌వద్దనున్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరి గింది. అనంతరం కేక్ కటచేసి సంబరాలు జరుపు కోవడంజరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం అని ఒక మంచి శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలను అందించడం జరిగిందన్నారు. ఎక్కడలేని విధంగా కావలి పట్టణంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటుచేసి నా చేతులమీదుగా ఆవిష్కరింపచేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆయన జయంతిని, వర్ధంతిని ఘనంగా జరుపుకుంటూ భావితరాలకు తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం విగ్రహ కమిటీ అధ్యక్షులు అన్వార్, కావలి పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నేతలు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, ఈతముక్కల బాలమురళీరెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, అమరా యాదగిరి సుబ్బరాయుడు గుప్తా, వడ్డమాని వెంకటేశ్వర్లు, దేగా రమయ్య యాదవ్, తిరువీధి ప్రసాద్, దస్తగిరి బాషా, కమల్‌బాబు, నాగావాని, మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శైలపుత్రి అలంకరణలో మానసాదేవి



**వరికుంటపాడు,అక్టోబర్ 15,ప్రభాతవార్త :** నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొలిరోజు శ్రీమానసాదేవి అమ్మవారు శైలపుత్రి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వల్లావంశస్థుల ఆరాధ్య దైవం శ్రీ మానసాదేవి అమ్మవారి ఆలయం లో ఉత్సవాలు అంత్యంత వైభవంగా ప్రారంభం అయ్యాయి. మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో వల్లా వంశస్థుల ఆధ్వర్యంలో శ్రీ మానసాదేవి అమ్మవారికి ఉదయం నుండి కుంకుమార్చన ,సహస్ర దీప అలంకరణ,గోత్రనామాలతో అర్చనలు,అభిషేకాలు నిర్వహించి,మహా నైవేద్యం సమర్పించి అమ్మవారి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కాయ కర్పూరం,పసుపు,కుంకుమ,వివిధ రకాల వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు .అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు.ఆల యాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.ఈ ఉత్సవాలలో వల్లా వంశస్థులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం



**ఆత్మకూరు,అక్టోబర్15,ప్రభాతవార్త:** శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు వైసిపి నాయకులు పేర్కొన్నారు.ఆదివారం ఎపిజె అబ్దుల్‌కలాం వర్ధంతి సందర్భంగా ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో అబ్దుల్‌కలాం చిత్రపటాన్ని ఏర్పాటు చేసిపూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌లో పట్టా పొందిన అబ్దుల్ కలాం డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ వారి ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆర్గనైజేషన్‌శాస్త్రవేత్తగా చేరి భారత సైన్యానికి చిన్న హెలికాప్టర్ చేయడం ద్వారా తన వృత్తిని ప్రారంభించారని 1969లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో చేరి ఇస్రో మొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం తయారీలో పనిచేశారని, అనేక ప్రాజెక్టుల అభివ ృద్ధికి ఆయన పనిచేశారన్నారు .1992లో ప్రధానమంత్రి శాస్త్రీయ సలహాదారుగా , డిఆర్‌డిఒ ముఖ్య కార్యదర్శిగా పనిచేశాడని, ఇదే సమయంలో జరిపిన ప్రోఖ్రాన్ అణుపరిక్షల్లో కలాం రాజకీయ , సాంకేతిక పాత్ర నిర్వహించాడని ఈ అణుపరిక్షలు భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చాయన్నారు. 2002జులై 18న కలాం బ్రహ్మండమైన ఆధిక్యతతో భారత రాష్ట్ర పతిగా ఎన్నికైన జులై 25న ప్రమాణ స్వీకరాం చేశారని ఆయన ప్రజల రాష్ట్రపతిగా పేరుపొందాడన్నారు. అలాంటి వ్యక్తి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు దగ్గుమాటి శివారెడ్డి, చెరుకూరు కామాక్షయ్యనాయుడు, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్‌బాష, కొప్పోలు చిన్నపరెడ్డి, కొండా చిన్న వెంకటేశ్వర్లు, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కలశ ఊరేగింపు





**కోవూరు,అక్టోబర్15 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే ఫీడర్స్ రోడ్డులో వెలసి ఉన్న శ్రీ వాసవీ కన్యకాపరమే శ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్స వాల సందర్భంగా ఆదివారం 108 కలశాలతో మహిళల కలశ స్థాపన ఊరే గింపు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక ఆంజనేయ స్వామి దేవస్థానం నుంచి ఈ కలశ ఊరేగింపు కోవూరు పురవీధుల్లో అత్యంత వైభవంగా ఆలయ ప్రాంగణం వరకు కొనసాగింది. ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్. రమేష్‌బాబు, కోశా ధికారి ఎం. రమేష్‌బాబు, ప్రధా న అర్చకులు అవధానం నందకిషోర్ స్వామి, భక్తులు అధిక సంఖ్యలో ఉన్నారు. వివిధ రకాల వేషధారణలతో ఏర్పాటు చేసిన కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో అలరించాయి.

## వైభవంగా రాజరాజేశ్వరి ఉత్సవాలు ప్రారంభం



**కోవూరు,అక్టోబర్15 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారి దేవ స్థానం లో నవరాత్రి మహోత్స వాలు ఆది వారం కలశ స్థాపన కా ర్యక్రమంతో ప్రారంభం అయ్యా యి. ఈ సందర్భంగా ప్రాత: కాలమునే అమ్మవారికి ఆల య ప్రధాన అర్చకులు గూడలి మనోహర్ శర్మ ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్ర ద్ధలతో నిర్వహించారు. ఆదివారం కలశ స్థాపన కార్యక్ర మానికి ఉభయకర్తలుగా ఇసనాక శ్రీనివాసు లురెడ్డి,రాజేశ్వరమ్మ దంపతులువ్యవ హరించారు. అ నంతరం గణపతి హోమం, అమ్మవారి అభిషేక కార్యక్ర మాలను భక్తిశ్ర ద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఉభ యకర్తలుగా ఎం. రాజశేఖర్‌రెడ్డి దంపతులు వ్యవహరిం చారు. ఈ ఉత్స వాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఆదివారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్ర మానికి ఉభయకర్తలుగా పచ్చిపాల కోటారెడ్డి, పద్మావతమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు.ఆలయ ధర్మకర్తలు ఆలూరు అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ ఆలూరు స్వరూప్‌కుమార్‌రెడ్డి, ఆలూరు శ్రీనివాసులురెడ్డి, భక్తులు ఉన్నారు.

## ఆదర్శప్రాయుడు డాక్టర్ అబ్దుల్ కలాం

**కావలి రూరల్ అక్టోబర్ 15 ప్రభాతవార్త** యువతకు,విద్యార్థులకు మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ఆదర్శ ప్రాయుడని డిబియస్ ఇంజనీరింగ్ కళాశాల రరస్పాండెంటెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు తెలియచేశారు. డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదివారం డిబియస్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దామిశెట్టి సుధీర్‌నాయుడు మాట్లాడారు. భారత దేశానికి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ఎనలేని సేవలను అందించారని తెలిచేశారు. రాష్ట్రపతిగా పదవీ విరమణ అనంతరం విద్యార్థులకు వ్యక్తిత్వం, వికాస శిక్షణలను ఇస్తూ నిరాడంబర జీవితాన్ని గడిపారని తెలియచేశారు. కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ డి.రవిప్రకాష్, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సావిత్రిదేవిగా కన్యకాపరమేశ్వరి



**కోవూరు,అక్టోబర్15 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్స వాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్స వాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ప్రాత:కాలమునే అమ్మవారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, సప్తపది పారాయణం కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు అవధానం నందకిషోర్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మహిళామణులచే లలితా సహస్రనామ పారాయణం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం అమ్మవారు సావిత్రిదేవి అలం కారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా వై. వెంకట సుబ్రహ్మణ్యం, వెంకట సురేష్, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్. రమేష్‌బాబు, కోశాధికారి ఎం. రమేష్‌బాబు, భక్తులు ఉన్నారు.

## గురుస్థాన్‌లో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**నెల్లూరు,అక్టోబరు15 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక గురుస్థాన్ కోచింగ్ సెంటర్‌లో ఆదివారం మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, మాజీ రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్ కలాం 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురుస్థాన్ కరస్పాండెంట్ షేక్.మహమ్మద్‌ఖాన్, ప్రిన్సిపాల్ షేక్.బిబి జాన్‌లు మాట్లాడుతు సాధారణ దిగువ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం మిసైల్ మ్యాన్‌గా మారటం, దేశరక్షణ రంగంలో ఆయన చేసిన విశేష సేవలకు దేశ అత్యున్నత పురస్కారాలు అందుకునే స్థానిక ఎదగటం అందరికి స్ఫూరిదాయకమన్నారు.రాష్ట్రపతిగా ఉన్న కాలంలో దేశప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింపచేశారన్నారు. పెళ్లి కూడా చేసుకోకుండా దేశ భవిష్యత్‌కోసం ఆకరి శ్వాస వరకు కష్టపడిన ఆయన ఆశయ స్థానకు యువత కృషిచేయ్యాలన్నారు. తాను నేర్చుకున్న విజ్ఞానాన్ని ఇతరలకు పంపిపెట్లాలనే సద్దుదేశ్యంతో 60 వయస్సులో కూడా అనేక కళాశాల్లో యువతకు ప్రత్యేక తరగతులు చెప్పిన ఆయన జీవితగాథ మరువలేనిదని కొనియాడారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని శాస్త్రవేత్తలుగా ఎదగాలని, దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయానికి సంకెళ్ళు దేశం నేతల నిరసన



**మనుబోలు,అక్టోబర్15,ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ జాతీయ అద్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తు మండల తెలుగుదేశంపార్టీ నాయకులు గత నెల రోజులుగ నిరసన కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందేఇందులో భాగంగ మనుబోలులో ఆదివారం రాత్రి న్యాయానికి సంకెళ్ళు నిరసన కార్యక్రమాన్ని తిరుపతి పార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి ఆద్వర్యంలో చేపట్టారు.సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనిరసన చేసినట్లు రామిరెడ్డి తెలిపారు.ఈసందర్భంగ టిడిపి బి.సి నాయకులు రావుల అంకయ్య మాట్లాడుతు చంద్రబాబునాయుడి అరెస్ట్‌ను ఖండించారు.అలాగే పార్టీ నాయకుడు కలికి సుదీర్‌రెడ్డి మాట్లాడుతు చంద్రబాబునాయుడును నెలరోజులుగ జైల్లోపెట్టి ఈప్రభుత్వం నిరకుశ దోరణి అవలంబిస్తుందని ఆరోపించారు.ఈనిరసన ఆందోళనలో కలికి రమేష్‌రెడ్డి, పచ్చిపాల రమేష్‌రెడ్డి,ఏకాంబరం సునీల్,సుమం త్,శ్రీనివాసు లరెడ్డి,ఉమర్,చైతన్య,పుట్టా మస్తాన్,చేవూరి రమేష్,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## పురంధ్రీశ్వరికీ బహిరంగ క్షమాపణలు చెప్పాలి



**నెల్లూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధ్రీశ్వరిపై, వైసీపీ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డిలు చేసిన అనుచిత వ్యాఖ్యలకు తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు గుత్తా అశోక్‌నాయుడు డిమాండ్ చేశాడు. ఆదివారం నగరంలోని గాంధీబొమ్మ కూడలిలో బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పురంధ్రీశ్వరికి క్షమాపణలు చెప్పకపోతే పెద్దఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ఇది ప్రారంభమన్నారు. ప్రజారంజకపాలన చేయాల్సిన ప్రభుత్వం బూతు రంజకపాలన కొనసాగిస్తుందన్నారు. వ్యక్తిగత విమర్శలు చేస్తే మిగిలిన వారు ఊరుకుంటారేమో కాని బీజేపీ సహించదని హెచ్చరించారు. ఇది మరోసారి పునరావృత్తం అయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. సిద్ధాంతపరంగా దశాబ్దాల కాలంగా దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్న బీజేపీ నాయకులపై వ్యక్తిగత దూషణలు చేస్తే ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా మారి మీ అంతు చూస్తాడన్నారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వైసీపీ దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తున్న నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో మురుగ నరేష్, తాళ్ళూరు నవీన్, మదన్‌సాయిరెడ్డి, సాయికృష్ణ, వెంకటేష్, పృథ్వీరాజ్, తిరుపతినాయుడు, తిరుపతిరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం నాయుడు



**నెల్లూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపుమేరకు నగరంలోని వేమిరెడ్డి నివాసంలో చేతికి సంకెళ్ళు వేసుకుని, నల్లరిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చంద్రబాబు నిస్వార్ధ సేవాతత్పరుడని, అలాంటి వ్యక్తిని జైలులో కావాలనే బంధించడం ఇంతకంటే మరో దారుణం ఉండదన్నారు. ఈ సైకో ప్రభుత్వం అక్రమ కేసులను బనాయించిందని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి విస్మరించి దోపిడీలకు పాల్పడుతూ, ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ భవితరాలకు ఏమి మేసేజ్ ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. 40ఏళ్ళ రాజకీయ చరిత్ర ఉన్న నాయకుడికే నేడు ఈ ప్రభుత్వంలో రక్షణ లేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని పట్టాభిరామిరెడ్డి ప్రశ్నించారు. వైసీపీ స్వార్ధ రాజకీయాల కోసం చేస్తున్న కుట్రలు, కుతంత్రాలు ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెపుతారని ఆయపన హెచ్చరించారు.

## ఎస్‌విఆర్‌లో తల్లిదండ్రుల సమావేశం



**నెల్లూరు,అక్టోబరు15 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక జాకీర్‌హుస్సేన్ నగర్‌లోని ఎస్‌విఆర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఆదివారం తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా నెహ్రూయువకేంద్రం జిల్లా అధికారి ఆకుల మహేందర్‌రెడ్డి, ట్రాఫిక్ సిఐ నాగేశ్వరమ్మలు పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు వారి స్థాయిని మించి సుఖాలతో పిల్లలను పెంచరాదన్నారు. వారికి కష్టసుఖాలు, తెలసుకునేలా పెంచాలని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా చేయ్యాలన్నారు. సోషల్ మీడియాని అవసరానికి మించి వినియోగించరాదని, బాలికలకు గుడ్‌టచ్,బ్యాడ్‌టచ్‌ల వ్యత్యాసం తెసిలేలా తల్లిదండ్రులే నేర్పిం చాలన్నారు. మనం పొందిన జ్ఞానాన్ని అందరికి పంచిపెట్లాన్నారు. పాఠశాల కరస్పాండెంట్ అందే శ్రీనివా సులు మాట్లాడుతు తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటూ క్రీడలు, సాంస్కృతిక, సేవా కార్యక్ర మాలు తదితద వాటిలో కూడా శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి వారి పిల్లల కోసం రోజూవారి దిన్నాల్లో కొంత సమయాన్ని వెచ్చించాల్సి ఉంటుందని, ఇలా చేయటం ద్వారా విద్యార్థుల్లో మానశిక ధైర్యం పెంపొందుతుందన్నారు. అనంతరం పాఠశాల నిర్వాహకులు ముఖ్యఅతిధులను సత్కరించారు.పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్‌బాబు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జగనాసురుడిని ఇంటికి పంపేదాకా నిద్రపోకూడదు



**నెల్లూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, జగన్‌మోహన్‌రెడ్డి ఇంటికి సాగనంపే దాకా ఎవరు నిద్రపోకూడదని, 2024 సార్వత్రిక ఎన్ని ల్లో టీడీపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని తెలుగు దేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ నాయ కులకు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని నారా యణ గోమతి క్యాంపు కార్యాలయంలో 9, 11, 16,44, 45,46,48 డివిజన్ల పార్టీ నాయకులతో నారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని, వారందరికి పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. మనం చేస్తున్న పూజలు ఫలించి త్వరలోనే చంద్రబాబు బయటకు వస్తాడని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగిస్తున్న జగన్‌కి తగిన బుద్ధి చెప్పాలని, దానికి ప్రజలు సైతం సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరు ధైర్యాన్ని వీడకుండా మనోనిబ్బరంతో అధినేత క్షేమాన్ని అందరూ కోరుకోవాలని సూచించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండాలన్నారు. వైసీపీకి కనీస డిపాజిట్లు రాకుండా ఉండాలంటే వైసీపీ చేస్తున్న ప్రజలకు తెలయచేయాలన్నారు. టీడీపీకి ఓట్లు పడేలా ప్రజలను చైతన్యపరచాలన్నారు. ప్రధానంగా దొంగ ఓట్లును నియంత్రించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, నగర నియోజకవర్గ అధ్యక్షుడు మామిడాల మధు, వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయానికి సంకెళ్ళు కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి



**నెల్లూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త- వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నా రా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు, కేసును నిరసిస్తూ తెలుగు దేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదివారం రూరల్ నియోజకవర్గంలో ప్రజలతో కలిసి న్యాయానికి సంకెళ్ళు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీధర్‌రెడ్డి చేతులకి తాళ్ళు కట్టుకుని ప్రజలతో కలిసి నీతి నిజాయితీకి సంకెళ్ళా అని, మా నాయకుడుకి వేధింపులాంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

## నిర్దోషిగా బయటకు వస్తాడు

**నెల్లూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు వస్తాడని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతి ఆదివారం పెన్నానదిలో మునిగి సిరసాపల్లి మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసింది. తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆదేశాలతో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సూచనలతో రేవతి పెన్నానదిలో మునిగి తడి వస్త్రాలతో మహాలక్ష్మి అమ్మవారికి కలశం పెట్టి చంద్రబాబు త్వరగా విడుదలఅవ్వాలని మొక్కుకున్నారు. ఆమెతోపాటు పలువురు మహిళలతో పాల్గొన్నారు.

## కావలి 31వ వార్డులో న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం



**కావలి రూరల్ అక్టోబర్ 15 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర తెలుగుదేశంపార్టీ పిలుపు మేరకు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు ఆదివారం కావలి 31వ వార్డునందు వార్డు ఇన్‌చార్జి మంచాల ప్రసాద్ ఆధ్వర్యంలో "న్యాయానికి సంకెళ్లు" కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అందరూ చేతులకు సంకెళ్ల వేసుకుని నారా చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని ఆయన ఆరోగ్యం బాగోలేనందువలన వెంటనే సూపర్ స్పెషాలిటి హాస్పిటల్‌నందు చికిత్స చేయించాలని కోరారు. అనంతరం నిరసనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు తెలుగుదేశంపార్టీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు అరెస్ట్‌కు నిరసనగా దేశం నేతల న్యాయానికి సంకెళ్ళు



**తెగచర్ల(రాపూరు),అక్టోబరు15ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతియ ఆధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా వెంకటగిరి మాజీ ఏమ్మేల్యే కురుగోండ్ల ఆదేశల మేరకు తెగచర్ల గ్రామంలో గ్రామ పార్టీ ఆధ్యక్షుడు ఈగా సాంబశివా రెడ్డి ఆధ్వర్యంలో దేశం పార్టీ నాయకులు చెతులకు సంకెళ్ళు వేసుకోని న్యాయానికి సంకెళ్ల అంటూఆదివారం నిరసన నిర్వహించారు. తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు కోండ్లపూడి రాఘవ రెడ్డి ముఖ్య అతిదిగాఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం నియంతృత్వ దోరణిలో కక్ష సాధింపు చర్యగా చంద్రబాబు నాయుడును అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు వున్నారు.జోరేపల్లిలోతెలుగుదేశం పార్టీ జాతియ ఆధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కునిరసనగా వెంకటగిరి మాజీ ఎమ్మేల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు రాపూరు మండలంలోని జోరేపల్లిగ్రామంలో మండల పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతలు చేతులకు సంకెళ్ళు వేసుకోని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వున్నారు.

## చంద్రబాబుకు ఆరోగ్యానికి రక్షణ కల్పించాలి

**రాపూరు,అక్టోబరు15ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతియ ఆధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యానికి రక్షణ కల్పించాలని తిరుపతి పార్లమెంట్ మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ ముక్తియార్ డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీరాష్ట ఆధ్యక్షుడు అచ్చం నాయుడు ఆదేశాల మేరకు ఆదివారం షేక్ ముక్తియార్ ఆధ్వర్యంలో దేశం నేతలు చేతులకుసంకేళ్ళు వేసుకోని న్యాయానికి సంకెళ్ల అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాపూరు పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడుడాక్టర్ గజరా వేణుగోపాల్, నాయకులు షేక్ అహ్మద్, అల్లం రాఘవయ్య, సికిందర్, లతీఫ్, చింతగుంట రాజా, బత్తల సాయి, షాకీర్, షాజహాన్, జాఫర్,గౌస్ బాషా, కూరాకు బాలకృష్ణ, పలువురు టిడిపి నేతలు పాల్గోన్నారు.